RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఏప్రియల్ : 24 బుధవారం సంపుటి : 28 సంచిక : 88

# రేపు కందుల నామినేషన్

## - భారీగా తరలిరావాలని కందుల పిలుపు





2 లో

# నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



- తాటిపర్తి

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: రాష్ట్ర రాజకీయాల్లో మరో పులివెందుల పేరుగాంచిన ఎర్రగొండపాలెం నియోజక వర్గంలో నేడు జగన్ అన్న శిష్యుడుగా నామినేషన్ కార్యక్రమాన్ని చేపడుతున్నానని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎర్రగొండపాలెం వైఎస్ఆర్సిపి అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఐదు మండలాలకు చెందిన వైఎస్ఆర్సిపి అభిమానులు నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల సభ్యులు కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఉదయం ఎనిమిది గంటల నుండి కార్యక్రమం ప్రారంభ మవుతుందని ఆయన అన్నారు.మాచర్ల రోడ్డులోని తన కార్యాలయం నుండి బైక్ ర్యాలీని ప్రారంభిస్తా మని ఆయన తెలిపారు. జగనన్న అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొనాలని అని ఆయన పిలుపునిచ్చారు

## కేపీ సమక్షంలో వైసీపీలో చేరిన

# 20 టీడీపీ కుటుంబాలు

## - ఊర్లకు ఊర్లు వైసీపీలోకి



2 లో

# కొంపముంచిన మందు పార్టీ.. వ్యక్తి మృతి



అగ్ని న్యూస్,మార్కాపురం: ఎన్నికల వేళ ఒక రాజకీయ పార్టీకి చెందిన నాయకులు బర్త్ డే పార్టీ పేరు తో మందు, విందు ఏర్పాటు చేశారు. అదీ కూడా వైశ్య సామాజిక వర్గానికి అధికప్రాధాన్యత ఇచ్చారు. పార్టీకి అధిక సంఖ్యలో వైశ్యులు హాజరయ్యారు. బర్త్ డే పేరు తో ఏర్పాటు చేసిన ఈ పార్టీ లో మందు ఏరులై పారింది. పీకల దాకా తాగిన ఒక వ్యక్తి అదే రోజు రాత్రి కి మృతి చెందాడు. మందు డోస్ ఎక్కువ కావడం తో గ్యాస్ పట్టేసి మృతి చెందాడు అని జనం గుసగుసలాడుకుంటున్నారు. ఆ రాజకీయ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన మందుపార్టీ ఒక కుటుంబంలో విషాదం నింపడం చర్చనీయాంశమైంది.వైశ్యుల ఓట్లకోసం చేసిన ప్రయత్నం విషాదం నింపడంతో సదరు పార్టీ నాయకులు నీళ్ళు నములుతున్నారట. అసలే ఆర్థికఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని సదరు పార్టీ నాయకు లు ఆదుకుంటారా, గాలికి వదిలేస్తారా అనే అంశంపై చర్చ జరుగుతుంది. సదరు పార్టీ నాయకులు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరి ఆ నాయకులు ఏమి చేస్తారో వేచి చూడాల్సిందే..!

మొదటి పేజి తరువాయి

# రేపు కందుల నామినేషన్

## - భారీగా తరలిరావాలని కందుల పిలుపు

అగ్ని న్యూస్,మార్కాపురం: నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి రేపు గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేయనున్నారు. మార్కాపురం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో వేయబోవు నామినేషన్ కార్యక్రమం సన్నాహాల్లో భాగంగా మంగళవారం మార్కాపురం పట్టణంలోని తెలుగుదేశంపార్టీ, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, పట్టణ తెలుగుదేశం నాయకులు, జనసేననాయకులు,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ గురువారం ఉదయం 9 గంటలకు మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ లో స్వగృహం వద్ద నుండి ఊరేగింపు ప్రారంభమవుతుందని ఉదయం 11:30 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థిగా తాను నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుందని ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలివచ్చి తనకు మద్దతు తెలియజేయాలని కోరారు.

## కేపీ సమక్షంలో వైసీపీలో చేరిన

# 20 టీడీపీ కుటుంబాలు

అగ్ని న్యూస్,గిద్దలూరు:వైసీపీ ఇంచార్జి,ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి సమక్షంలో గిద్దలూరు మండలం, గడికోట పంచాయతీ పరిధిలోని దేవానగరం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీకి గుడ్ బై చెప్తూ వైసీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వైసీపీ కండువాలు కప్పికేపీ నాగార్జున రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గిద్దలూరులో వైసీపీ గెలుపుకు కృషి చేస్తామన్నారు.







# వడదెబ్బ లక్షణాలు నివారణమార్గాలు



## - డాక్టర్ రవి తో అగ్ని ప్రతినిధి చిట్ చాట్...

అగ్ని న్యూస్, పెద్దారవీడు: వేసవి కాలం మొదట్లోనే.. ఎండలు మండిపోతున్నాయి. ఇక రాబోయే రోజుల గురించి ఆలోచిస్తేనే.. చెమటలు పట్టేస్తున్నాయి. వేసవికాలం ఎక్కువగా ఇబ్బంది పెట్టే సమస్య.. వడదెబ్బ. అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోత కారణంగా బయట పనికి వెళ్లే వాళ్లే కాదు.. ఇంట్లో ఉండే వృద్ధులు, పిల్లలు కూడా వడదెబ్బకు గురయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయి. వడదెబ్బకు గురైనప్పుడు సరైన చర్యలు తీసుకోకపోతే.. ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. వడదెబ్బ గురించి తెలుసుకోవలసిన ముఖ్యమైన విషయాలు, ఎలాంటి చర్యలు తీసుకోవాలో పెద్దారవీడు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ రవి తో అగ్ని ప్రతినిధి చిట్ చాట్...

### వడదెబ్బ వలన కలిగే నష్టాలు...

హీట్ స్ట్రోక్ అంటే.. డీహైడ్రేషన్కు సంబంధించిన అనారోగ్యం. ఇందులో హీట్ ఎగ్జాషన్, హీట్ ఇంజూరీ, హీట్ స్ట్రోక్ అనే మూడు రకాలు ఉంటాయి.హీట్ ఎగ్జాషన్లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా అలసటగా ఉంటుంది, గాలిలో తేమ ఎక్కువగా ఉండటం, వేడిగా ఉన్నప్పుడు ఎక్కువగా అలసిపోయినట్లు అనిపిస్తుంది. కండరాల నొప్పిఉంటుంది.హీట్ ఇంజూరీలో శరీర భాగాలు దెబ్బతినే అవకాశం ఉంది. కిడ్నీ, గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉంది.హీట్ స్ట్రోక్ తీవ్రమైన సమస్య.. దీనిలో శరీర భాగాలు తీవ్రంగా దెబ్బతింటాయి. దీని కారణంగా మెదడు పనితీరు దెబ్బతింటుంది. స్ట్రోక్ సంభవించవచ్చు. నిర్లక్ష్యం చేస్తే.. కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉంది.

### ఎండ వడదెబ్బ ఎన్ని రకాలు...

ఎండ వడదెబ్బ రెండు రకాలు ఉంటుంది. మొదటిది క్లాసిక్ హీట్ స్ట్రోక్, రెండవది ఎగ్జాషన్ హీట్ స్ట్రోక్. క్లాసిక్ హీట్ స్ట్రోక్ కారణంగా వృద్ధులు ఎక్కువగా ప్రభావితం అవుతారు. ముఖ్యంగా.. డయాబెటిస్, హైపర్ టెన్షన్, సిస్టిక్ ఫైబ్రోసిస్, స్లీప్ డిజార్డర్స్, కిడ్నీ, ఊపిరితిత్తులు, మీ శరీర ఉష్ణోగ్రతలను ప్రభావితం చేసే మందులు వేసుకునే వారికి ఈ వడదెబ్బ తగిలే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అలాగే లివర్, థైరాయిడ్, రక్తనాళాల సమస్యలు ఉన్నవారు క్లాసిక్ హీట్ స్ట్రోక్కు గురయ్యే అవకాశం ఉంది.ఎగ్జాషన్ హీట్ స్ట్రోక్ చిన్న వయస్సువారికి సంభవించే అవకాశం ఉంది. తీవ్రమైన వ్యాయామం, క్రీడాకారులు, వేడి వాతావరణంలో శారీరక శ్రమ ఎక్కువగా చేసేవారికి, డీహైడేషన్, శరీరం ఒత్తిడికి గురైనప్పుడ సూర్యరశ్మికి గురైనప్పుడు ఎగ్జాషన్ హీట్ స్ట్రోక్ వస్తుంది.

### వడదెబ్బ లక్షణాలు....

వడదెబ్బ లక్షణాలు వ్యక్తి వ్యక్తికి మారుతూ ఉంటాయి. ఒళ్లు నొప్పులు, అలసట, కళ్లు తిరగడం, చెమట, అటాక్సియా, మైకము, చర్మం కందిపోవడం, వికారం, వాంతులు, అధిక దాహం, తక్కువ మూత్ర విసర్జన, గుండె వేగంగా కొట్టుకోవడం, మూర్ఛ, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన సందర్భాల్లో, రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్, బ్రెయిన్ వాపు, కిడ్నీ ఫెయిల్యూర్, లివర్ ఫెయిల్యూర్, మెటబాలిక్ ఫెయిల్యూర్, నరాల దెబ్బతినడం, గుండెకు రక్త ప్రసరణ తగ్గడం, హార్ట్ ఫెయిల్యూర్, కోమాలోకి వెళ్లడం జరుగుతుంది.

### వడదెబ్బ తగలకుండా తీసుకోవాలసిన జాగ్రత్తలు

డయాబెటిస్, హైపర్టెన్షన్ ఉన్నవారు.. శరీరాన్ని హైడ్రేట్గా ఉంచుకోవాలి. ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.మధ్యాహ్నం పూట బయటకు వెళ్లకపోవడం మంచిది. వారి మెడికేషన్ సక్రమంగా తీసుకోవాలి.ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు బయట తిరగకపోవడమే మంచిది. అత్యవసర పరిస్థితిలో వెళ్లాల్సి వస్తే.తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముదురు రంగు దుస్తులు కాకుండా తేలికపాటి లేత రంగు దుస్తులను ధరించాలి.ఆల్కాహాల్ శరీరంలోని నీటి శాతాన్ని తగ్గిస్తాయి. ఎండాకాలంలో మద్యానికి దూరంగా ఉండటంమంచిది.ఓఆర్ఎస్, కొబ్బరి నీళ్లు, ఉప్పు కలిపిన నిమ్మరసం లాంటివి శరీరం కోల్పోయిన లవణాలను తిరిగి భర్తీ చేస్తాయి.దోసకాయలు, పుచ్చకాయలు, దానిమ్మ, బత్తాయి లాంటి పండు తీసుకోవాలి వడదెబ్బ లక్షణాలు కనిపించగానే చికత్స అందించాలి.లేదంటే శరీరం పూర్తిగా నిర్జలీకరణం చెంది.. బీపీ, పల్స్ పడిపోయి కొన్నిసార్లు ప్రాణాలు పోవచ్చు...

### నివారణ చర్యలు...

ప్రథమ చికిత్సగా మెడ, ముఖంపై ఐస్ ప్యాక్పెట్టుకోండి.ఎవరికైనా వడదెబ్బ తగిలినపుడు ఆ వ్యక్తిని చల్లనివాతావరణంలోకి తీసుకెళ్లాలి.ఒంటిపై దుస్తులను వదులుగా చేసి గాలి బాగా ఆడేలా చూడాలి.నీరు, ద్రవాహారాలను బాగా అందించాలి. కొబ్బరినీరు, చెరుకు రసాలు, పెరుగు, మజ్జిగ, పళ్లరసాలు వడదెబ్బ నుంచి రక్షణ కల్పిస్తాయి. వడదెబ్బ లక్షణాలు తీవ్రంగా ఉంటే.. వెంటనే హాస్పటల్కు తీసుకువెళ్లడం మంచిది.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# టిడిపిలోకి కొనసాగుతున్న వలసలు



అగ్ని న్యూస్,పొదిలి: పట్టణంలో వైసిపి పార్టీని వీడి టిడిపిలో చేరికలు జోరందుకున్నాయి.మార్కాపురం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో పార్టీలోచేరికలు జరిగాయి.తెలుగుదేశం పార్టీయే అభివృద్ధి దిశగా వలసలు కొనసాగుతున్నాయి అని కందుల అన్నారు.ఇంకా పొదిలి మండలంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరే అవకాశం ఉందని ఆయన అన్నారు.

# కంభం పట్టణంలో వైసీపీకి భారీ షాకిచ్చిన బీసీలు

**- ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన 100 బీసీ కుటుంబాలు**



అగ్ని న్యూస్,కంభం:పట్టణంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. పట్టణంలోని తెలుగు వీధికి చెందిన ఇజ్జారి బాలయ్య, ఏలూరి ఏడుకొండలు ల ఆధ్వర్యంలో 100 బీసీ (జంగమేశ్వర) కుటుంబాలు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కంభం పట్టణంలో గతంలో తెలుగుదేశం హయాంలో ఎంతో అభివృద్ధి చేశారని, గడిచిన వైసిపి పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, వచ్చే ఎన్నికల్లో అశోక్ రెడ్డిని గెలిపించుకొని గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుంటామన్నారు.

# గిద్దలూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినుల ప్రతిభ




అగ్ని న్యూస్, గిద్దలూరు: ఇటీవల వచ్చిన ఎస్ ఎస్ సి పరీక్షల ఫలితాల్లో గిద్దలూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు తమ సత్తాను చాటారు. 582 మార్కులతో మొట్టమొదటి స్థానంలో నిలిచిన బి విజయశ్రీ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలా నాగభూషణ రెడ్డి శాలువతో సత్కరించి ఐదు వేలరూపాయలు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా 582 మార్కులతో టాపర్ గా నిలిచిన విజయశ్రీని ఉద్దేశించి మాట్లాడుతూ ... క్రమశిక్షణ అంకిత భావం కలిగిన వారు జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని అందుకు ఉదాహరణ విజయశ్రీ నే అని, మన పాఠశాలకు, తల్లిదండ్రులకు గిద్దలూరు ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిందని అభినందించారు. అంతేకాకుండా 573 మార్కులతో రెండవ స్థానం లో నిలిచిన షేక్ హసీనా, 566 మార్కులతో మూడో స్థానం లో నిలిచిన కే వెంకట శ్వేతను ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలు స్వీట్లు తినిపించి అభినందించారు. అలాగే వారి వారి సబ్జెక్టులలో వంద మార్కులుసాధించిన వారికి ప్రత్యేక పారితోషికం అందజేశారు.

# ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన 30 కుటుంబాలు



అగ్ని న్యూస్,కంభం: పట్టణంలోని కందులాపురం గ్రామంలోని పూసలబజార్ లో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో ఒంగోలుపార్లమెంటు నాయకులు కేతం శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నలుగురు వార్డు మెంబర్లతో సహా 30 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో కందులాపురం పంచాయతీలో అశోక్ రెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# 580 మార్కులతో శ్రీ సాయిబాలజి విద్యార్థుల సత్తా



అగ్ని న్యూస్, మార్కాపురం: 10 వ తరగతి పరీక్ష ఫలితాలలో శ్రీ సాయి బాలాజీ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు.స్కూల్ టాపర్ గా యస్.మంజిల్ భాను 580 మార్కులు సాధించారు. పి.పూజ అమృత,ఐమన్,యాస్మిన్ లు 579 మార్కులు సాధించారని పాఠశాల యాజమాన్యం తెలిపింది. పరీక్ష కు హాజరైన 87 మందిలో 550 పైగా మార్కులు సాధించిన వారు 16 మంది, 500 కు పైగా మార్కులు సాధించిన వారు 53 మంది అని,ఇది కేవలం సాయిబాలజి విద్యార్థులకు మాత్రమే సొంతంఅని యాజమాన్యం తెలిపింది.ఉత్తమ మార్కులు సాధించిన వారిని మంగళ వారం పాఠశాలలో కరస్పాండెంట్ ప్రకాశరావు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

# కార్యకర్త పాడే మోసిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్ది తాటిపర్తి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: వైసీపీ కార్యకర్త బేల్దార్ ఖాసీం(ముని) మృతి చెంద డంతో విషయం తెలుసుకొని యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్ది తాటిపర్తి చంద్రశేఖర్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి జనాజా(పాడే) మోశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ ముస్లిం మైనారిటీ పెద్దలు పాల్గొన్నారు.

# టీడీపీ అబద్ధపు మేనిఫెస్టోను ప్రజలు నమ్మే స్థితిలో లేరు

- జగనన్న మళ్ళీ సి.యం అయితేనే సంక్షేమ పథకాలు
- కొమరోలు మండలం లో ఇంటింటి ప్రచారంలో కుందూరు నాగార్జున రెడ్డి సతీమణి కల్పన, సోదరీమణులు పద్మ,అరుణ



అగ్ని న్యూస్, కొమరోలు: టీడీపీ అసత్య మ్యానిఫెస్టోను నమ్మే స్థితిలో ప్రజలు లేరని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి సతీమణి కల్పనారెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొమరోలు మండలంలోని తాతిరెడ్డిపల్లె,పురుషోత్తం పల్లె,బొంత పల్లె,హనుమంతరాయనిపల్లె గ్రామంలో 3వ రోజు ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి తిరిగి గత ఐదు సంవత్సరాలుగా జగన్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ప్రజలకు ఏ సమస్య వచ్చిన స్థానికంగా అందుబాటులో ఉంటున్నారని,ప్రజా సమస్యలను పరిష్కరించటమే కుందూరు నాగార్జున రెడ్డి ధ్యేయమన్నారు.జగనన్న మళ్ళీ సి.యం అయితేనే సంక్షేమ పథకాలు వస్తాయి, టీడీపీ అబద్ధపు మేనిఫెస్టోను ప్రజలు నమ్మే స్థితిలో ప్రజలు లేరున్నారు.గిద్దలూరు నియోజకవర్గ ప్రజలంతా మే 13న జరిగే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి పోటీ చేయుచున్న కుందూరు నాగార్జున రెడ్డికి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సారె.వెంకట నాయుడు,కొమరోలు సీనియర్ నాయకుడు నాదెళ్ల. వెంగయ్యచౌదరి, మండల బోయళ్ల. జనార్ధన్ రెడ్డి,చేదుళ్ల. రమణ రెడ్డి,ఎంపీపీ కామురి.అమూల్య,వైస్ ఎంపీపీ నన్ను, సర్పంచ్ సారె.జనార్దన్ నాయుడు,ఎంపిటిసిలు కామురి.శ్రీనివాస్ రెడ్డి, నగదాసరి. తిరుపతి రాజు,కన్వీనర్ వి.మోహన్ రెడ్డి, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE
KCIT
MBA/ICET CODE
KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA
KITS